ప్రజాశక్తి
గురువారం 21 డిసెంబర్ 2023
5
శ్రీ సత్యసాయి

## కలెక్టర్‌ను కలిసిన పెనుకొండ నూతన సబ్ కలెక్టర్

కలెక్టర్‌కు మొక్కను అందజేస్తున్న సబ్ కలెక్టర్

**ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్**

పెనుకొండ సబ్ కలెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన అపూర్వ భరత్ కలెక్టర్ అరుణ్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం ఉదయం కలెక్టరేట్లో కలెక్టర్‌ను కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విధులను సక్రమంగా నిర్వర్తించి మంచిపేరు తెచ్చుకోవాలని సూచించారు. అనంతరం కలెక్టరేట్లోని అధికారులు సిబ్బంది పెనుకొండ సబ్‌కలెక్టర్‌కు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

హిందూపురంలో ఉరితాళ్లు తగిలించుకుని నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీలు

# అదే పోరు.. ఆగేదే లేదు..!

◆ 9వ రోజుకు అంగన్‌వాడీల సమ్మె

◆ భిక్షాటనతో నిరసన ◆ ముఖ్యమంత్రి స్పందించాలని నినాదాలు

సడలని సంకల్పంతో అంగన్‌వాడీల సమ్మె కొనసాగుతోంది. కనీస వేతనాలు, ఎన్నికల హామీలను అమలు చేయాలని కోరుతూ అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె బుధవారం 9వ రోజుకు చేరుకుంది. నిరసన ర్యాలీలు, భిక్షాటనలతో సమ్మెను కొనసాగిస్తున్నారు. సమ్మెను విచ్ఛిన్నం చేసేందుకు ప్రభుత్వం ఎన్ని విధాలుగా బెదిరింపులకు దిగుతున్నా బెదరకుండా ఆందోళనను నిర్వహిస్తున్నారు. ఇక అంగన్‌వాడీల సమ్మెను భగ్నం చేయడంలో భాగంగా బలవంతంగా అంగన్‌వాడీ కేంద్రాలను స్వాధీనం చేసుకుని వాటి నిర్వహణను సచివాలయ సిబ్బందికి ప్రభుత్వం అప్పగించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా పలు గ్రామాల్లో సచివాలయ ఉద్యోగులు బలవంతంగా తాళాలు

మడకశిరలో 9 ఆకారంలో కూర్చొని నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

పగులగొట్టి కేంద్రాలను తెరిచారు. కేంద్రాలను అయితే తెరిచారు గానీ, వాటి నిర్వహణను పట్టించుకోవడం లేదు. ఇప్పటికే సచివాలయ పనిభారంతో సతమతం అవుతున్న తాము ఈ అంగన్‌వాడీ కేంద్రం అదనపు పనులు చేయలేమంటూ చేతులెత్తేస్తున్నారు. అంగన్‌వాడీల సమ్మెకు తల్లిదండ్రుల నుంచి పెద్దఎత్తున మద్దతు లభిస్తోంది.

వార్తలు 6లో

# మండుతున్న మిర్చి రైతు

◆ పంట కీలక దశలో నీటి ఎద్దడి

◆ రెండు రోజులుగా రైతుల ఆందోళన

◆ నీరివ్వాలంటూ వేడుకోలు

**ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి**

పంటకు నీరివ్వాలని కోరుతూ అనంతపురం జిల్లా మిర్చి రైతులు గడిచిన రెండు రోజులుగా మండుతున్నారు. సాగునీరు అందివ్వాలంటూ రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేపడుతున్నారు. వీరికి విపక్షాలు పూర్తి స్థాయిలో మద్దతునిస్తున్నాయి. పంట కీలక దశలో ఆరుతడి ఇవ్వకపోతే దిగుబడులు తగ్గి తీవ్రంగా నష్టపోతామని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పటిలాగానే సాగునీరు జనవరి వరకు వస్తుందని భావించి రైతులు పంటలు సాగు చేశారు. ఈసారి సాగునీరు కాలువలకు ముందుగానే నిలిపేశారు. దీంతో పెట్టిన పంటలు ఎండిపోయే దశకు వస్తుండటంతో రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రత్యామ్నాయం ద్వారానైనా నీటిని అందివ్వాలని డిమాండ్ చేస్తున్నారు.

**62,751 ఎకరాల్లో మిర్చి**

అనంతపురం జిల్లాలో విడపనకల్లు, ఉరవకొండ, వజ్రకరూరు, పెద్దవడుగూరు మండలాల్లో ప్రధానంగా మిర్చి పంట సాగవుతుంది. ఇందులో గుంతకల్లు బ్రాంచ్ కెనాల్, హెచ్‌ఎల్‌ఎంసి, ఎంపిఆర్ నార్త్ కెనాల్ కింద ఈ పంటలు సాగవుతాయి. ఈ ప్రాంతాల్లో ఈ ఏడాది 62,751 ఎకరాల్లో మిర్చి పంట సాగైంది. ఒక్కో ఎకరానికి సగటున రూ.1.50 లక్షల వరకు ఖర్చు వస్తుంది. బాగా పంట వస్తే ఎకరానికి 12 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుంది. పంట మొత్తం జనవరి ఆఖరు నాటికి కోతకు వస్తాయి. ఈ పరిస్థితుల్లో ఈ నెలా, జనవరి ఆఖరు వరకు మిర్చికి ఆరుతడి ఇవ్వాల్సి ఉంటుంది. కాని ఈ ఏడాది వర్షాలు సరిగా లేకపోవడంతో తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువకు నవంబర్‌కే నీటి విడుదల ఆగిపోయింది. గుంతకల్లు సబ్ బ్రాంచ్ కెనాల్‌కు నీరు ఆగింది. ఇక హంద్రీనీవా ద్వారానైనా నీరొస్తుందనుకుంటే ఆదీ ఆగిపోయింది. రెండు వైపులా నీరు ఆగిపోవడంతో ఈ కాలువల కింద సాగైన మిర్చి రైతుకు ఇబ్బందులు తప్పడం లేదు.

**కౌలు రైతులే అధికం**

మిర్చి పంట సాగు చేసిన వారిలో అత్యధికంగా కౌలు రైతులే ఉన్నారు. వజ్రకరూరు మండల పరిధిలో ఒక ఎకరం పొలమున్న రైతు మరో రెండు ఎకరాలు కౌలుకు తీసుకుని మిర్చి పంటను సాగు చేశాడు. ఎకరానికి రూ.50 వేల వరకు ముందస్తు గుత్త చెల్లించి మరీ సాగు చేశాడు. పెట్టుబడులు కూడా భారీగానే వచ్చాయి. ఇప్పుడు సాగునీరు లేక పంట పోతే రైతు భారీగా నష్టపోనున్నాడు. ఇలాంటి రైతులు అనేక మంది ఉన్నారు. అందుకే రైతులు నీరిచ్చి పంటను కాపాడాలని కోరుతూ ఆందోళన బాట పట్టారు.

**సమస్య పట్టనట్టు పాలకులు**

సాగునీటి సమస్య ఉత్పన్నమవుతుందని ముందు నుంచే సూచనలు కనిపిస్తూనే ఉన్నాయి. అయితే ఇంత వరకు ప్రత్యామ్నాయ చర్యలపై దృష్టి సారించిన దాఖలాలు కనిపించడం లేదు. రోడ్డుపైకొచ్చి నిరసనలు వ్యక్తం చేస్తున్నా, ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

మూడు రోజుల క్రితం పంటలకు నీరివ్వాలని విడపనకల్లు తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న రైతులు

**అత్యధికులు కౌలు రైతులే..**

మిర్చి రైతుల్లో అత్యధిక మంది కౌలు రైతులే ఉన్నారు. ఎకరానికి రూ.50 వేలు ముందస్తుగా కౌలు చెల్లించాలి. తరువాత పెట్టుబడి అత్యధికంగా ఉంటుంది. ఒక్కో రైతు ఎకరానికి రెండు లక్షల రూపాయల వరకు ఫెట్టుబడి పెట్టారు. రైతులకు ప్రభుత్వం సాగునీరు అందివ్వకపోవడం వలన నష్టపోతున్నారు. వెంటనే సాగునీరిచ్చి రైతులను ఆదుకోవాలి.

**బాల రంగయ్య.**
**ఎపి కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి.**

ర్యాలీ నిర్వహిస్తున్న మెడికల్ రెప్‌లు

## జిఎస్‌టిని తొలగించాలి

**ప్రజాశక్తి-హిందూపురం**

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జిఎస్‌టిని మందులపై తొలగించాలని ఎపి మెడికల్ అండ్ సేల్స్ రెప్రెజెంటీవ్ యూనియన్ అధ్యక్షులు రామమూర్తి డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తు బుధవారం ఎపి మెడికల్ అండ్ సేల్స్ రెప్రజెంటీస్ యూనియన్ ఆధ్వర్యంలో మెడికల్ రెప్స్ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రామమూర్తి మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వం నకిలీ మందులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అరికట్టాలన్నారు. మందుల ధరలను తగ్గించడంతో పాటు మందులపై విధించిన జిఎస్‌టిని తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి సుబ్రమణ్యం, నాయకులు మునీర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల వైద్యానికి పెద్దపీట : ఎమ్మెల్యే

**కదిరి టౌన్ :** పేదల వైద్యానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందనిఎమ్మెల్యే సిద్దా రెడ్డి పేర్కొన్నారు. కదిరి మున్సిపల్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నూతన ఆరోగ్యశ్రీ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో పేదల వైద్యానికి ప్రత్యేక ప్రాధాన్యతను కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఒ కృష్ణారెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ నజీమున్నీసాసాదిక్,కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది, వైసిపి నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పెండింగ్ కేసుల పరిష్కారానికి సత్వర చర్యలు

### ఎస్పీ మాధవ్ రెడ్డి

**ప్రజాశక్తి-హిందూపురం**

రాబోవు ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని అప్రమత్తంగా ఉండాలని పెండింగ్ కేసుల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పి మాధవరెడ్డి ఆదేశించారు. వార్షిక తనిఖీ లో భాగంగా బుధవారం హిందూపురం టూ టౌన్ పోలీస్ స్టేషన్ తనఖీ చేసిన ఆయన రికార్డులను పరిశీలించారు. అనంతరం సిబ్బంది పనితీరు, రికార్డులు, కేసులు పురోగతిపై ఆరా తీశారు. స్టేషన్ ఆవరణాన్ని, స్టేషన్ లోని రిసెప్షన్, లాకప్, కంప్యూటర్ గది, రైటర్ గదులను పరిశీలించారు. అనంతరం ఎస్పి మాధవ్ రెడ్డి పోలీసు స్టేషన్ సిబ్బందితో మాట్లాడారు. ఎన్నికల దగ్గర పడుతున్నాయని మహిళా పోలీసులు వార్డులు, గ్రామాలలోకి వెళ్లి సమాచారాన్ని అందించడంలో కీలకంగా ఉండాలని సూచించారు. కర్నాటక సరిహద్దుల్లో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి, ఎప్పటికప్పుడు వాహనాలు తనిఖీలు చేపట్టి అక్రమ రవాణాకు పూర్తిగా అడ్డుకట్ట వేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి కంజక్షన్, సిఐలు రియాజ్ అహ్మద్, శ్రీనివాసులు, వేణుగోపాల్, సిసి రాఘవేంద్ర, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న ఎస్పీ

మెగాచెక్కును విద్యార్థుల తల్లిదండ్రులకు అందిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

## విదేశీ విద్యాదీవెన విద్యార్థులకు వరం

**ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్**

జగనన్న విదేశీ విద్యాదీవెన పథకం ప్రతిభ గల విద్యార్థులకు ఒక వరం లాంటిదని కలెక్టర్ అరుణ్ బాబు తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి విదేశీ విద్యదీవెన పథకాన్ని బటన్ నొక్కి ప్రారంభించారు. కలెక్టరేట్లో నిర్వహించిన జిల్లా స్థాయి కార్యక్రమంలో కలెక్టర్‌తోపాటు అగ్రి బోర్డ్ ఛైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ తుంగ ఓబుళపతి, ఎంపిపి రమణారెడ్డి, పుడా ఛైర్‌పర్సన్ లక్ష్మీనరసమ్మ, బీసీ సంక్షేమ శాఖ అధికారి నిర్మల జ్యోతి, ఎస్సీ సంక్షేమ అధికారి శివ రంగ ప్రసాద్, గిరిజన సంక్షేమ అధికారి మోహన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులను ఆదుకోవాలన్న లక్ష్యంతో ప్రభుత్వం జగనన్న విదేశీ విద్య దీవెన పథకాన్ని అమలు చేస్తుందన్నారు. విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న అర్హులైన విద్యార్థులకు ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని తెలిపారు. శ్రీ సత్యసాయి జిల్లాలో వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు జగనన్న విద్యాదీవెన ద్వారా రూ.44,09,205 నగదు నేరుగా వారి ఖాతాల్లో జమ అయ్యిందన్నారు. సివిల్ సర్వీసెస్ పథకం ద్వారా ఎంపికైన ముగ్గురికి ఒక్కొక్కరికి ఏడు లక్షల రూపాయలు చొప్పున ప్రభుత్వం లబ్ధి చేకూర్చిందన్నారు. అనంతరం కలెక్టర్‌తో పాటు ప్రజాప్రతినిధులు విద్యార్థుల తల్లిదండ్రులకు మెగా చెక్కును అందించారు.

# హామీఇచ్చి మోసం చేస్తారా..?

◆ ప్రభుత్వ తీరుపై సమగ్రశిక్షా ఉద్యోగుల ఆగ్రహం ◆ సమ్మెలోకి వెళ్లి నిరసన

**ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్**

సమగ్ర శిక్షలో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సమ్మెబాట పట్టారు. బుధవారం ఉదయం పుట్టపర్తి గణేష్ కూడలి నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. జేఏసీ జిల్లా అధ్యక్షుడు ఓబిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ధర్నాలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈఎస్.వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమగ్రశిక్ష కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ విద్యాశాఖ పరిధిలో పనిచేస్తున్న సమగ్ర శిక్షాఉద్యోగుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. పీఆర్సీ అమలు చేయకుండా, నెలలు తరబడి వేతనాలు విడుదల చేయకపోవడం దుర్మార్గం అన్నారు. ఉద్యోగుల మధ్య విబేధాలు సృష్టించే విధానాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుండడం విచారకరం అన్నారు. ప్రాజెక్టులో ఒకే క్యాడర్ ఉద్యోగులకు రకరకాల వేతనాలు చెల్లిస్తుండడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. పాతవారికి జీతం పెంచకుండా, కొత్తగా నియమితులైన వారికి వేతనం పెంచడం విడ్డూరంగా ఉందన్నారు. కొన్ని విభాగాల్లో కెజిబివి టీచర్లకు అరకొర జీతాలు పెంచి చేతులు దులుపుకున్నారన్నారు. జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్న సమయంలో సర్వశిక్షలో పనిచేసే ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని, సమాన పనికి సమాన వేతనం అమలు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చి ఐదేళ్ల సమయం పూర్తి కావస్తున్నా ఈ హామీలు అమలుకు నోచుకోలేదన్నారు. సమగ్రశిక్షలో అన్ని విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్, పార్ట్‌టైం ఉద్యోగులు విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చెయ్యాలన్నారు. కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. ప్రభుత్వం సమస్యలను పరిష్కరించేంత వరకు సమ్మెను కొనసాగిస్తామని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి సుధాకర్, ఎపిటిఎఫ్ ప్రసాద్ రెడ్డి, వైఎస్ఆర్టీపీ వి.రమణారెడ్డి, పిఆర్‌టియు రజనీకాంత్ రెడ్డి, ఏపీ పీఎఫ్ చంద్ర, ఏపీయుఎస్ సురేష్ బాబు, డిటిఎఫ్ గౌస్లాజీ తదితరులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్న, కార్యదర్శి ముకుంద, రవి, శ్రీనివాసరావు, స్రవంతి, వెంకటరమణ, బాబ్జాన్ పాల్గొన్నారు.

పుట్టపర్తిలో ర్యాలీ నిర్వహిస్తున్న సమగ్రశిక్ష ఉద్యోగులు

## జిల్లాలో 1561 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు

**ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్**

సత్య సాయి జిల్లాలో రాబోయే సార్వత్రిక ఎన్నికలకు 1561 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు తెలిపారు. ఓటరు సవరణ కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు డిఆర్ఒ కొండయ్య, నియోజకవర్గ ఎన్నికల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిబంధనలు సూచనలు మేరకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని వికలాంగులకోసం రవాణా సౌకర్యం, పోలింగ్ కేంద్రాలలో సులభంగా ప్రవేశించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ధర్మవరం మార్కెట్ యార్డులో ఉన్న ఈవీఎంలపై ఎలాంటి సందేహాలు ఉన్నా పరిశీలించి తమ దృష్టికి తేవాలన్నారు. జనవరి 5న ఓటరు తుది జాబితా ప్రచురించడం జరుగుతుందన్నారు. తప్పులు లేని ఓటరు జాబితా తయారీకి అన్ని పార్టీల నాయకులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, సిపిఎం నాయకుడు పైపల్లి గంగాధర్, జనసేన బొగ్గరం శ్రీనివాసులు, బిజెపి దేవేంద్ర, కాంగ్రెస్ గౌస్‌బాషా, గంగాద్రి, ఆర్డీవోలు భాగ్యరేఖ, ధర్మవరం రమేష్ రెడ్డి, కదిరి వంశీకృష్ణారెడ్డి, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

## ఇళ్లస్థలాల పంపిణీకి లేఅవుట్ పనుల పరిశీలన

**కదిరి టౌన్ :** రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలకు ఇళ్లపట్టాలు పంపిణీ చేసేందుకు ఏర్పాటు చేసిన లేఅవుట్ పనులను ఎమ్మెల్యే సిద్దారెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లబ్ధిదారుల జాబితా ప్రకారం ఇళ్లపట్టాలను సిద్ధం చేయడమే కాకుండా ఇంటి స్థలాన్ని లబ్దిదారుడికి కేటాయించే విధంగా పనులు త్వరితగతిన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు మున్సిపల్, రెవెన్యూ సిబ్బంది, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిటి రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే

**నల్లచెరువు :** మండలపరిధిలోని బండ్రేపల్లి - తవలంమర్రి రోడ్డు నుండి తెల్లగుట్లపల్లి వరకు రూ. 40 లక్షలతో నిర్మించిన తారు రోడ్డును కదిరి శాసనసభ్యులు డాక్టర్ పివి.సిద్దారెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగున్నర సంవత్సరాల కాలంలోనే కదిరి నియోజకవర్గ వ్యాప్తంగా 135 గ్రామాలకు అప్రోచ్ రోడ్లను వేసుకోగలిగామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రమణారెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ బట్టి హైదర్ వలి, వైస్ ఎంపీపీ నారాయణస్వామి, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి : ఎస్ఎఫ్ఐ

**ప్రజాశక్తి మడకశిర**

పట్టణంలో ఎస్ఎఫ్ఐ ఐదవ మహాసభలు బుధవారం ఘనంగా జరిగాయి. మొదట అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అక్కడ నుంచి అమరాపురం బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ విద్యార్థుల ను ఉద్దేశించి రాష్ట్ర అధ్యక్షుడు ప్రసన్న కుమార్ మాట్లాడుతూ మడకశిర లో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు, ప్రభుత్వ ఐటిఐ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాయలసీమ జిల్లాల్లోని కరువు మండలాల్లో విద్యార్థులకు అన్ని రకాల ఫీజులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ హాస్టళ్లలో మౌలిక సదుపాయాలు మెరుగుపరచి మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలన్నారు. విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటానికి మహాసభలో తీర్మానం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు నాగార్జున, బాబ్జాన్, ఈరేష్, పవన్, దాము, హరి, వంశీ వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ నాయకులు

## విద్యుత్ పొదుపు.. ప్రగతికి మలుపు...

**ధర్మవరం టౌన్ :** విద్యుత్ పొదుపు ప్రగతికి మలుపు అని విద్యుత్ ఉద్యోగులు అన్నారు. విద్యుత్ శాఖ ఎఇలు నాగభూషణం, కొండారెడ్డి, ఎఎఇ రామకృష్ణ ఆధ్వర్యంలో విద్యుత్‌పొదుపుపై పట్టణంలోని పలు కూడలిలో ఫ్లెక్సీలతో ర్యాలీ నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## అరుణాచలానికి బస్సు సర్వీసు

**ధర్మవరం టౌన్ :** ఈనెల 26వ తేదీ పౌర్ణమి సందర్భంగా అరుణాచలం గిరి ప్రదర్శన, కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ దర్శనార్థం ధర్మవరం ఆర్టీసీ డిపో నుండి ఈనెల 25వ తేదీ ఉదయం ఐదున్నర గంటలకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. రాను పోను ఛార్జీలు 1600 రూపాయలు మాత్రమేనని తెలిపారు. ఆసక్తిగల వారు ఆన్‌లైన్, బస్టాండ్ రిజర్వేషన్ కౌంటర్లో కానీ సీట్లు రిజర్వేషన్ చేసుకోవచ్చని చెప్పారు.

## యువగళం ముగింపు సభలో మడకశిర నాయకులు

**మడకశిర :** యువ గళం పాదయాత్ర ముగింపు సభలో మడకశిర టిడిపి నాయకులు పాల్గొన్నారు. టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుండుమల తిప్పేస్వామి, జిల్లా అధ్యక్షులు బికె పార్థసారధి, రొల్ల దాసిరెడ్డి, మడకశిర పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మనోహర్, నియోజకవర్గ డాక్టర్ సెల్ అధ్యక్షులు డాక్టర్ కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి ఈరన్న నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు బాలకృష్ణ, క్లస్టర్ ఇన్‌ఛార్జి భరత్, నియోజకవర్గ కోఆర్డినేటర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మాజీ ఎమ్మెల్యే ఈరన్న యువ గళం పాదయాత్ర ముగింపు సభలో పాల్గొన్నారు.

**మహారాజశ్రీ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, కదిరి**
**O.S.NO:212/2019**
**Between:**
సోమనబోయన రాజు ...వాది
మరియు
నామగుండ్ల శారద ...ప్రతివాది
ప్రతివాది అయిన నామగుండ్ల శారద హాజరు కొరకు నోటీసు
నామగుండ్ల శారద W/o ఎన్.మారుతిప్రసాద్, వయస్సు 38 సం॥లు డోర్ నెం:6-114-4, జౌకుపాళ్యం వీధి కదిరి టౌన్ మరియు మండలం, శ్రీ సత్యసాయి జిల్లా.
ఇందుమూలముగా ప్రతివాది అయిన మీకు తెలియజేయడము ఏమనగా పై కోర్టువారు పై కేసులో మీకు పలుమార్లు నోటీసులు పంపిననూ చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీ చేయమని ఆదేశించి పై కేసును 03/01/2024 వ తేదికి నీ హాజరు నిమిత్తం వాయిదా వేసినారు. కావున నీవు సదరు తేదిన ఉదయం 10:30 గం॥లకు ఖుద్దున గానీ నీవు నియమించుకున్న వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది:03/01/2024
స్థలం:కదిరి
ఎన్.సత్యనారాయణగుప్త, బి.ఎస్సీ., బి.ఎల్, వాదితరుపు వకీలు, కదిరి.

**మహారాజశ్రీ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, కదిరి**
**O.S.NO:394/2019**
**Between:**
పి.వి.శివారెడ్డి S/o శంకరరెడ్డి D.No:4-31 దేవరపల్లి H/o వలి చెలియల, ఎన్.పి.కుంట మండలం, శ్రీ సత్యసాయి జిల్లా. ...వాది
మరియు
ఎ.సుధాకర్ ...ప్రతివాదులు
ప్రతివాదికి దావా నోటీసు
ఎ.సుధాకర్ S/o గంగప్ప, రాజునాలపల్లి, తలుపుల మండలం, శ్రీ సత్యసాయి జిల్లా.
అను మీపై వాది అయినటువంటి పి.వి.శివారెడ్డి, తనకు రావాల్సిన బాకీ వసూలు నిమిత్తమై పై వారి కోర్టు నందు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావా మీ హాజరు నిమిత్తం 03/01/2024 వ తేదిన వాయిదా ఉన్నది. సదరు వాయిదా తేదిన మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట ఉదయం 10:30 గం॥లకు హాజరు కావలెను. అట్లు హాజరు కాని యెడల మీ పరోక్షంలో తీర్మానం చేయబడునని తెలియజేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది:03/01/2024
స్థలం:కదిరి
ప్రసాద్ రెడ్డి, బి.ఎ., బి.ఎల్, వాదిపరం వకీలు, కదిరి.

**మహారాజశ్రీ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, కదిరి**
**O.S.NO:438/2021**
**Between:**
గౌడు జయరాజు @ గౌడు జయరాజు, S/o రామప్ప D.No:1-68-C2-5, మారుతీ నగర్ కదిరి, శ్రీ సత్యసాయి జిల్లా. ...వాది
మరియు
ఎన్.కళావతి మరియు ఇతరులు ...ప్రతివాదులు
3వ ప్రతివాదికి దావా నోటీసు
To,
ఎన్.సాయికుమార్ రెడ్డి, S/o ఎన్.గంగారెడ్డి D.No:1-1135-16-A, అడపాలవీధి కదిరి, శ్రీ సత్యసాయి జిల్లా.
అను మీపై వాది అయినటువంటి గౌడు జయరాజు @ గౌడు జయరాజు, పై వారి కోర్టు నందు తనకు రావాల్సిన బాకీ వసూలు నిమిత్తమై పై వారి కోర్టు నందు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావా మీ హాజరు నిమిత్తం 26/12/2023 వ తేదిన వాయిదా ఉన్నది. సదరు వాయిదా తేదిన మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట ఉదయం 10:30 గం॥లకు హాజరు కావలెను. అట్లు హాజరు కాని యెడల మీ పరోక్షంలో తీర్మానం చేయబడునని తెలియజేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది:03/01/2024
స్థలం:కదిరి
ప్రసాద్ రెడ్డి, బి.ఎ., బి.ఎల్, వాదిపరం వకీలు, కదిరి.

**మహారాజశ్రీ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, కదిరి**
**O.S.NO:688/2019**
**Between:**
అస్లావలీ S/o Late మహబూబ్ సాబ్, డోర్ నెం:10/58 టిప్పు సుల్తాన్ వీధి, కదిరి,శ్రీ సత్యసాయి జిల్లా. ...వాది
మరియు
సయ్యద్ షాకీర్ ...ప్రతివాది
ప్రతివాదికి దావా నోటీసు
To,
సయ్యద్ షాకీర్ S/o సయ్యద్ హుస్సేన్, డోర్ నెం:10/22/2, బొరుగుల భాజా వీధి, కదిరి, శ్రీ సత్యసాయి జిల్లా.
అను మీపైన జి.అస్లావలీ తన బాకీ వసూలు నిమిత్తమై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావా మీ హాజరు నిమిత్తం పై కోర్టు నందు 03/01/2024 వ తేదిన వాయిదా ఉన్నది.కావున సదరు వాయిదా తేదిన మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట ఉదయం 10:30 గం॥లకు హాజరు కావలెను. అట్లు హాజరు కాని యెడల మీ పరోక్షంలో తీర్మానం చేయబడునని తెలియజేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది:03/01/2024
స్థలం:కదిరి
ప్రసాద్ రెడ్డి, బి.ఎ., బి.ఎల్, వాదిపరం వకీలు, కదిరి.

# సడలని సంకల్పం

## 9వ రోజూ ఉధృతంగా కొనసాగిన అంగన్‌వాడీల సమ్మె

అగళిలో నిర్వహించిన భిక్షాటనలో పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్

**ప్రజాశక్తి - అగళి**

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించేదాకా సమ్మె కొనసాగిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం అంగన్వాడీలు బిక్షాటన చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇంతియాజ్ మాట్లాడుతూ అంగన్వాడీలు తొమ్మిదిరోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవటం దారుణమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అంగన్వాడీలు, సిపిఎం, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

**మడకశిర :** అంగన్వాడీల సమ్మెలో భాగంగా బుధవారం అంగన్వాడీ కార్యకర్తలు వినూత్న రీతిలో నిరసన చేపట్టారు. తొమ్మిదవ రోజు చెవిలో పూలు పెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు.

**ధర్మవరం టౌన్ :** ఇచ్చిన హామీలను అమలు చేసేంతవరకు సమ్మెను కొనసాగిస్తామని అంగన్వాడీ యూనియన్ నాయకులు హెచ్చరించారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు చేపట్టిన సమ్మె బుధవారానికి తొమ్మిదవ రోజుకు చేరింది. అంగన్వాడీలకు మున్సిపల్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు సంఘీబావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా నాయకులు జంగాలపల్లి పెద్దన్న, సిఐటియు మండల అధ్యక్ష, కార్యదర్శులు ఆదినారాయణ, అయూబ్ ఖాన్, రైతుసంఘం మండల అధ్యక్షులు మారుతి తదితరులు పాల్గొన్నారు.

**కదిరి అర్బన్ :** తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం అంగనవాడీలు సిఐటియు ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి బంగ్లా నుండి వేమారెడ్డి సర్కిల్ అంబేద్కర్ సర్కిల్ ఇందిరాగాంధీ సర్కిల్ మీదుగా మున్సిపల్ కార్యాలయం వరకు భిక్షాటన కార్యక్రమం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మాబున్నీసా, లక్ష్మీదేవి, సుజాత, రామలక్ష్మి, శారద, సరోజతో పాటు సిఐటియు నాయకులు జిఎల్ నరసింహులు, జగన్మోహన్ రామ్మోహన్ ,శివ తదితరులు పాల్గొన్నారు.

**కొత్తచెరువు :** తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తొమ్మిది రోజులుగా సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు సమ్మె కొనసాగిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇఎస్ వెంకటేష్ విమర్శించారు.కొత్తచెరువు, బుక్కపట్నం ,పుట్టపర్తి, మండలాలకు చెందిన అంగనవాడీలు బుధవారం కొత్తచెరువు బస్టాండ్ కూడలిలో నిరసన తెలిపి దుకాణాల వద్ద భిక్షాటన కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం ర్యాలీగా తహశీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకొని అక్కడ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ముత్యాలు, లక్ష్మయ్య, అంగన్వాడీలు షర్మిల, ఉమాదేవి, సరస్వతి, రాధా తదితరులు పాల్గొన్నారు.

**ఓబుళదేవరచెరువు :**. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం మండలంలోని మహమ్మదాబాద్ క్రాస్ వద్ద సిడిపిఒ కార్యాలయం ఎదురుగా అంగన్వాడీలు కళ్లకు నల్లగంతులు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. వీరి ఆందోళనకు సిఐటియు మండల అధ్యక్షులు కుల్లాయప్ప కార్యదర్శి శ్రీరాములు మద్దతు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకురాలు ఆశీర్వాదమ్మ, మణిమాల, రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

**చిలమత్తూరు :** 9వ రోజు సమ్మె సందర్భంగా బుధవారం అంగన్వాడీలు మండల కేంద్రంలో భిక్షాటన చేపట్టారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఫిరంగి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తొమ్మిది రోజుల నుంచి సమ్మెలో ఉన్న అంగన్వాడీల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి వెంకటేష్, లక్ష్మీనారాయణ, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు శోభారాణి, రామ తులసి, పద్మావతి, జయమ్మ, వనజ, సునీత, శారద, పుణ్యవతి తదితరులు పాల్గొన్నారు.

**తలుపుల :** తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీలు బుధవారం మండలకేంద్రంలో భిక్షాటన చేపట్టారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకురాలు సుశీల, అంగన్వాడీలు పాల్గొన్నారు.

**నల్లచెరువు :** మండల కేంద్రంలో అంగన్వాడీలు భిక్షాటన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు రామకృష్ణ, రైతు సంఘం జిల్లా కౌన్సిల్ సభ్యులు శ్రీరాములు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కోశాధికారి రమేష్, అంగన్వాడీ యూనియన్ నాయకులు పద్మావతి, సరస్వతి, వివిధ గ్రామాలకు చెందిన అంగన్వాడీలు పాల్గొన్నారు.

**బత్తలపల్లి :** మండల కేంద్రంలో బుధవారం అంగన్వాడీలు చేపట్టిన సమ్మె బుధవారానికి తొమ్మిదో రోజుకు చేరుకుంది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా శ్రామిక మహిళ కన్వీనర్ దిల్షాద్ ఆధ్వర్యంలో అంగన్వాడీలు భిక్షాటన చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షురాలు వాసంతి, ప్రధాన కార్యదర్శి రజియా, వసంత, రజిత, పుష్పలత, శివమ్మ సుగుణ, క్రిష్ణవేణి, జయసుధ, సున్నీబేగం తదితరులు పాల్గొన్నారు

**గాండ్లపెంట :** మండల కేంద్రంలోని బుధవారం అంగన్వాడీ కార్యకర్తలు దుకాణాల వద్ద భిక్షాటన చేపట్టారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు లక్ష్మీదేవి, భారతితో పాటు అంగన్వాడీలు పాల్గొన్నారు

**పెనుకొండ :** తమ సమస్యలు పరిష్కారం కోసం అంగన్వాడీలు బుధవారం సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు వంటా వార్పు చేపట్టారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు చేపట్టిన సమ్మెకు సిపిఎం మండల కమిటీ మద్దతు ఇచ్చింది. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు హరి, రమేష్, మండల కమిటీ సభ్యులు ఫక్రుద్దీన్, తిప్పన్న, బాబావలి, గంగాధర్, వెంకటరాముడు, ఉత్తప్ప, ఇంద్ర ,వెంకటేష్, బాబు, షాషావలి, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు బావమ్మ, జయమ్మ, మాబున్నీసా, వర లక్ష్మి, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

**ముదిగుబ్బ :** తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీలు బుధవారం మండల కేంద్రంలో భిక్షాటన చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఆటో పెద్దన్న, సిఐటియు నాయకులు బాబు, వెంకటేష్, పోతలయ్య, లక్ష్మీనారాయణ, రహంతుల్లా, చాంద్‌బాషా, అంగన్వాడి ప్రాజెక్టు అధ్యక్షురాలు రజియా, అంగన్వాడీలు ఇందుమతి పాల్గొన్నారు.

**గుడిబండ :** అంగన్వాడీలు తమ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం నాటికి 9వ రోజుకు చేరుకుంది ఈ సందర్భంగా మండలంలోని అంగన్వాడీ వర్కర్లు గ్రామంలో భిక్షాటన చేపట్టారు. రోడ్డుపైనే వంటావార్పులు చేపట్టి అక్కడే అందరూ భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో గుడిబండ ఐసిడిఎస్ ప్రాజెక్ట్. కార్యదర్శి మహాదేవమ్మ, కోశాధికారి లక్ష్మీదేవి, మండలంలోని అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు.

**హిందూపురం :**అంగన్వాడీలు తమ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన సమ్మె బుధవారానికి తొమ్మిదవ రోజుకు చేరింది. ఆందోళనలో భాగంగా బుధవారం పట్టణంలోని సద్భావన సర్కిల్‌లో మోకాళ్ళపై నిల్చుని, ఉరి తాళ్ళకు వేలాడుతూ వినూత్న నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేనిపక్షంలో భవిష్యత్తులో మీకు సరైన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ యూనియన్ జిల్లా కార్యదర్శి శ్రీదేవి, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రమణ, స్థానిక అంగన్వాడీ యూనియన్ నాయకులు లావణ్య, శిరీష, శైలజ, టిడిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి పరిమళ, కౌన్సిలర్లు మంజుళ, మహాలక్ష్మి, భారతి, కాంగ్రెస్ బాలాజి మనోహర్, జమీల్‌తో పాటు వివిధ పార్టీల నాయకులతో పాటు పెద్ద ఎత్తున అంగన్వాడీలు పాల్గొన్నారు.

**లేపాక్షి :** మండలం పరిధిలోని అంగన్వాడీలు బుధవారం సమ్మె లో భాగంగా బిక్షాటన చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అంగన్వాడీలు పాల్గొన్నారు.

ధర్మవరంలో వంటావార్పు

కదిరిలో భిక్షాటన చేస్తున్న అంగన్వాడీలు

ఓడిసిలో కళ్లకు గంతలు కట్టుకుని నిరసన

చిలమత్తూరులో భిక్షాటన

పెనుకొండలో సమ్మెలో పాల్గొన్న నాయకులు, అంగన్వాడీలు

## యుటిఎఫ్ ఆధ్వర్యంలో 'పది' మోడల్‌పేపర్లు విడుదల

**ప్రజాశక్తి - రొద్దం**

మోడల్‌పేపర్లు ఆవిష్కరిస్తున్న దృశ్యం

యుటిఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన పదోతరగతి పరీక్షల మోడల్‌పేపర్లను మండలంలోని కొగిర, తురకలాపట్నం ఉన్నత పాఠశాలల్లో ఎంఇఒ - 2 విజయ భాస్కర్ చేతుల మీదుగా మంగళవారం విడుదల చేశారు. దాతలు శివయ్య, అశోక్, చంద్ర సహకారంతో రూపొందించిన మోడల్‌పేపర్లను పదోదగతి విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నరేష్ కుమార్, హెచ్‌ఎంలు శివరాం, నారాయణరెడ్డి, యుటిఎఫ్ సీనియర్ నాయకులు నారాయణస్వామి, రొద్దం మండల అధ్యక్షులు గంగాధర్, సత్యమయ్య, దాతలు, ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన వైసిపి నాయకులు

**మడకశిర:** తిరుపతిలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని ఆయ స్వగృహంలో మడకశిర వైసిపి నాయకులు మంగళవారం కలిశారు. అనంతరం మంత్రితో మడకశిర రాజకీయ పరిస్థితులపై చర్చించారు. భవిష్యత్తులో మడకశిర అభివృద్ధికి ప్రత్యేకమైన చొరవ చూపించాలని నాయకులు మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్, సింగల్ విండో అధ్యక్షులు రామిరెడ్డి, రవీంద్రారెడ్డి, నాగభూషణ్ రెడ్డి, రాణాప్రతాప్, రెడ్డి, ముద్దారెడ్డి, చిన్నపురెడ్డి, నంజారెడ్డి, ప్రకాష్ రెడ్డి, నరేష్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పాలనే వైసిపి ధ్యేయం : ఎమ్మెల్యే

**ప్రజాశక్తి ధర్మవరం టౌన్**

సంక్షేమ పాలనే వైసిపి ధ్యేయమని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయనతో పాటు వైసిపి నాయకులు మండల పరిధిలోని నేలకోట తండా, బుడ్డారెడ్డిపల్లి, ఏలుకుంట్ల, తనకంట వారి పల్లి గ్రామాలలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కామిరెడ్డిపల్లి సుధాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీలు ప్రతాపరెడ్డి, చెన్నకృష్ణారెడ్డి తో కలిసి గ్రామ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల జెసిఎస్ కన్వీనర్ శ్రీనివాస్ రెడ్డి, రామయ్య, శ్రీనివాస్ రెడ్డి, సర్పంచులు గంగమ్మ, ఓబిరెడ్డి, రేగాటిపల్లి సురేష్ రెడ్డి, నాగానంద రెడ్డి, నాయకులు సంగాలప్ప, రమేష్, మాజీ కన్వీనర్, లక్ష్మీనారాయణ, బిల్వంపల్లి, కేశవ, హరి గోపాల్, పోతుకుంట రాజు తదితరులు పాల్గొన్నారు.

## రచయితల సంఘం నియోజకవర్గ కమిటీల ఎన్నిక

**పెనుకొండ :** శ్రీసత్యసాయి జిల్లా రచయితల సంఘ పరిధిలోని పెనుకొండ,పుట్టపర్తి నియోజకవర్గ కమిటీల ఎన్నికను బుధవారం జిల్లా అధ్యక్షులు జాబిలి చాంద్‌బాషా, జిల్లా కార్యదర్శులు భాస్కర్ నాయుడు,డా.శివన్న పర్యవేక్షణలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా భీమనేని జానార్దన్, ఉపాధ్యక్షులుగా మాణిక్యం ఇసాక్, ప్రధాన కార్యదర్శిగా నరెద్దుల రాజారెడ్డి, సహకార్యదర్శిగా బాబ్జాన్; కోశాధికారిగా ఖగేంద్ర, కార్యవర్గ సభ్యులుగా గోగుల రుద్రప్ప, కె .నాగరాజమ్మ, తేజ, మహమ్మద్ అలి, కసిరెడ్డి ప్రతాప్ రెడ్డిని ఎన్నుకున్నారు.

# 26 నుంచి 'ఆడుదాం ఆంధ్ర' క్రీడాపోటీలు

## కలెక్టర్ అరుణ్ బాబు

**ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్**

ఈనెల 26 నుంచి జిల్లాలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను ప్రారంభిస్తున్నట్లు కలెక్టర్ అరుణ్‌బాబు తెలిపారు. అధికారులు అందరూ బాధ్యతగా పనిచేసి ఈ క్రీడాపోటీలను విజయవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం తాడేపల్లి నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్ర పోటీల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ తో పాటు జిల్లా క్రీడా సాధికారత అధికారి ఉదయ భాస్కర్, గ్రామ వార్డు సచివాలయాల కోఆర్డినేటర్ శివారెడ్డి, డిపిఒ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ ఇప్పటివరకు జిల్లాలో జరిగిన రిజిస్ట్రేషన్ నమోదు కార్యక్రమం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్రీడల పట్ల అవగాహన ఉండాలని క్రీడలలో మహిళా క్రీడాకారులకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ క్రీడా పోటీలలో కబడ్డీ, ఖోఖో, షటిల్, వాలీబాల్, క్రికెట్ లాంటి ఐదు అంశాలలో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొనాలని కోరారు. క్రీడల వల్ల శారీరక దృఢత్వం వస్తుందని తద్వారా ఆరోగ్యం బాగుంటుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని 544 గ్రామ వార్డు సచివాలయాలలో సుమారు 1. 50 లక్షల మంది పైగా క్రీడాకారులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు కూడా ఆహ్వానించాలన్నారు. జిల్లాలో 502 క్రీడ మైదానాలను గుర్తించడం జరిగిందన్నారు. 540 మంది వాలంటీర్లకు ఈ క్రీడలలో శిక్షణ తర్ఫీదు ఇచ్చామని వివరించారు. నియోజకవర్గ స్థాయిలోని ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు, ప్రత్యేక అధికారులు పాల్గొనాలన్నారు. 26వ తేదీ నాటికి క్రీడా మైదానాలలో పూర్తిస్థాయిలో తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్న కలెక్టర్, తదితరులు

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**ప్రజాశక్తి కదిరి అర్బన్**

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు కోరారు. ఈ మేరకు కార్మికులు, సిఐటియు నాయకులు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ మేనేజర్‌కి తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించకపోతే ఈనెల 26వ తేదీ నుండి సమ్మెలో వెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు జనార్ధన, తిరుపాలు, బాలకృష్ణ, రాజు, నరసింహమూర్తి, చంద్రప్ప సిఐటియు నాయకులు జగన్మోహన్, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**
I, SHAIK VALID(OLD NAME) Residing at Door No.10-10-98-536-308, Sameer Street, Nizam Vali Colony, Kadiri Town, Sri Satya Sai Dist, AP-515591, Hereby declare that I have changed my name as **SHAIK VALEED** (NEW NAME) S/o. SHAIK DADAPEER.

## పెనుకొండ సబ్ కలెక్టర్‌గా అపూర్వ భరత్

**ప్రజాశక్తి - పెనుకొండ**

పెనుకొండ నూతన సబ్ కలెక్టర్‌గా అపూర్వ భరత్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ సబ్ కలెక్టర్ గా పనిచేసిన కె. కార్తీక్‌ను ప్రభుత్వం అల్లూరి సీతారామరాజు జిల్లాకు జాయింట్ కలెక్టర్‌గా బదిలీ చేసింది. నూతన సబ్ కలెక్టర్ గా అపూర్వ భరత్ ను ప్రభుత్వం నియమించింది. బాధ్యతలు స్వీకరించిన అపూర్వ భరత్‌కు డివిజన్‌లోని తహశీల్దార్లు, సబ్ కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

బాధ్యతలు స్వీకరిస్తున్న సబ్‌కలెక్టర్

**బదిలీ అయిన సబ్ కలెక్టర్‌కు వీడ్కోలు:** పెనుకొండ సబ్ కలెక్టర్ గా పనిచేస్తూ అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్‌గా బదిలీ పై వెళుతున్న కె. కార్తీక్ కు బుధవారం ఘనంగా సన్మానించారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలోని స్పందన హాల్ నందు డివిజన్ లోని తహశీల్దార్లు, సబ్ కలెక్టర్ కార్యాలయం సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది, నగర పంచాయతీ కమిషనర్, బహుజన చైతన్య వేదిక సభ్యులు తదితరులు కార్తీక్‌కఉ శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎఒ రమణ, డిఐఒ చిట్టిబాబు, నగర పంచాయతీ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ, తహశీల్దార్లు నాగరాజు, సురేష్, స్వర్ణలత, సౌజన్య లక్ష్మి, హసీనా సుల్తాన, బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రైలు కిందపడి యువకుడు మృతి

**హిందూపురం :** హిందూపురం రైల్వే స్టేషన్ సమీపంలో రైలు కింద పడి యువకుడు మృతిచెందాడు. లేపాక్షి మండలం గలిబిపల్లి గ్రామానికి చెందిన సందీప్ (27) అనే యువకుడు అయ్యప్ప స్వామి మాల వేసుకున్నాడు. ఈయన హిందూపురం సమీపానఉన్న గుడ్డం రంగనాథ స్వామి ఆలయ వద్ద రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. గత కొంతకాలంగా నెలకొన్న కుటుంబ కలహాలతో ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యుల విచారణలో వెల్లడైందని పోలీసులు తెలిపారు.

## జనసేన మైనార్టీ నాయకుడు మృతి

**గోరంట్ల రూరల్ :** జనసేన పార్టీ గోరంట్ల మండల ప్రధాన కార్యదర్శి, మైనారిటీ నాయకుడు బాబర్ బ్రెయిన్ ట్యూమర్‌తో మృతిచెందాడు. పార్టీ ఆవిర్భావం నుంచి మండల నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన ప్రతి కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటూ పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశాడని జనసేన నాయకులు కొనియాడారు. టిడిపి మైనార్టీ టిడిపి నాయకులు అజ్మతుల్లా, మండల మైనార్టీ నాయకులు ఉమర్ ఖాన్ ,ఫయాజ్ తదితరులు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

## 104 వాహనం తనిఖీ

**నల్లచెరువు :** మండల పరిధిలోని పెద్ద యల్లంపల్లి గ్రామంలో 104 వాహనాన్ని బుధవారం తనిఖీ చేశారు. వివిధ కార్యక్రమాల గురించి ఆన్‌లైన్ రిపోర్టులను పరిశీలించారు. జనవరి నెల నుంచి ఆరోగ్యశ్రీ కార్డులు ఇంటింటికి తిరిగి పంపిణీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ అలేఖ్య, డాక్టర్ కల్పన, సిహెచ్‌ఒలు కుమార్ రెడ్డి, రామచంద్రారెడ్డి, సూపర్‌వైజర్ సుధాకర్, ఎంఎల్‌హెచ్‌బి హరిత, హెల్త్ అసిస్టెంట్ సూర్యనారాయణ రెడ్డి, మున్నా, 104 సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్యాగులు పంపిణీ

**చిలమత్తూరు :** డాక్టర్ సాయి ప్రసాద్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, ఏపీ ఆగ్రోస్ చైర్మన్ నవీన్ నిశ్చల్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని 350మంది విద్యార్థులకు కళాశాల బ్యాగులను అందజేశారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వీటిని పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, కళాశాల సిబ్బంది, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్పోర్ట్స్ మీట్ ప్రారంభం

**పుట్టపర్తి రూరల్:** సబ్ డివిజనల్ పోలీసు జట్ల మధ్య క్రికెట్ మ్యాచ్ లు నిర్వహిస్తున్నట్లు స్పోర్ట్స్ మీట్ నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా బుధవారం జిల్లా పోలీస్ స్పోర్ట్స్, గేమ్ మీట్ ప్రారంభమయ్యాయి. సబ్ డివిజనల్ పోలీసు జట్ల మధ్య క్రికెట్ మ్యాచ్‌లు నిర్వహించారు. ఉదయం . పుట్టపర్తి, ధర్మవరం జట్ల మధ్య 15 ఓవర్ల క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. వీటిల్లో పుట్టపర్తి సబ్ డివిజనల్ పోలీసు జట్టు విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్. విష్ణు, ఎఆర్ డీఎస్పీ విజయ్ కుమార్, సి కొండారెడ్డి, ఆర్ఐలు టైటాస్, రాజశేఖర్ రెడ్డి, నారాయణ, ఆర్ఎస్ఐలు రాజు, ప్రదీప్ సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు గుడిబండ విద్యార్థి

**గుడిబండ :** మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఏ చరణ్ కుమార్ అనే విద్యార్థి కౌశల్ జిల్లా స్థాయి సైన్స్ పోస్టర్ కాంపిటీషన్లో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా జిల్లాస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థికి జిల్లా విద్యాశాఖ అధికారిని మీనాక్షి చేతుల మీదుగా రూ.3వేల నగదును అందజేసినట్లు టీచర్ ఉపేంద్ర తెలిపారు.

## బాధితుడికి ఆర్థికసాయం

**కదిరి టౌన్ :** నల్లమాడ మండలం మీసాలపల్లి కి చెందిన వడ్డే శివయ్య ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడ్డాడు.ఈ మేరకు ఆయన కదిరి అమీర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసున్న కదిరి వడ్డెర నాయకులు సైదాపురం రమణ, సంపంగి గోవర్ధన్ తదితరులు బాధితుడిని బుధవారం పరామర్శించారు. వైద్యఖర్చుల నిమిత్తం రూ. 10వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అల్లుగుండు నారాయణ స్వామి, బత్తల శ్రీనివాసులు, బలపాల చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## గృహనిర్మాణాలు వేగవంతం

**ప్రజాశక్తి-హిందూపురం**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అందరికి ఇల్లు పథకంలో భాగంగా హిందూపురం పురపాలక సంఘ వ్యాప్తంగా చేపట్టిన గృహ నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ అమ్యూనిటి కార్యదర్శులకు ఆదేశించారు. బుధవారం మున్సిపల్ ఎంఇ వెంకట రమణతో కలిసి కమిషనర్ సచివాలయాల అమ్యూనిటి కార్యదర్శులు, గుత్తేదారులతో వివిధ అభివృద్ధి పనులు, గృహ నిర్మాణాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతు లబ్దిదారులను చైతన్యం చేసి వేగవంతంగా ఇళ్ల నిర్మాణాలను చేపట్టాలన్నారు. సివిల్ పనులు పూర్తి చేయాడానికి షెడ్యూల్ సిద్ధం చేయాలని సంబందిత గుమస్తాలను ఆదేశించారు. అన్ని బిల్లులను ఈ నెల చివరినాటికి చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అభివృద్ధి పనులకు ఇసుక దొరకడం లేదని గుత్తేదారులు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను నృతాధికారులకు వివరించి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో డిఇఇ బాలసుబ్రమణ్యం, ఎఇలు నాగేంద్ర, జనార్ధన్‌తో పాటు మున్సిపల్ సిబ్బంది, గుత్తేదారులు, సచివాలయాల కార్యదర్శులు పాల్గొన్నారు.